బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

ఖానాపూర్, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేయడంపై ఆదివారం ఖానాపూర్‌లోని తెలంగాణ తల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మూడో సారి బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేలా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో విడుదల చేశారని పేర్కొన్నారు. అనంతరం పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు పరిమి సురేశ్, రామునాయక్, జన్నారపు శంకర్, కావలి సంతోష్, కిశోర్, మహిపాల్, ద్యావతి రాజేశ్వర్, రామిడి మహేశ్, రాజేందర్, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్గాలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తాం

కుంటాల, అక్టోబర్ 15 : ఎమ్మెల్యే విఠల్ రెడ్డి గెలుపునకు శాయ శక్తులా కృషి చేస్తామని పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు తెలిపారు. ప్రతి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్త పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫేస్టో, ఈ 10 సంవత్సరాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల ను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అడగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొత్త పల్లి గంగామణి బుచ్చన్న, గైని సాయి కుమార్, సదాశివ్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్రత్యేక పూజలు

భైంసా, అక్టోబర్, 15 : ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఫాం అందించడంతో ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో గల కనకదుర్గాదేవి, నాగదేవత, సరస్వతి, లక్ష్మీమాత, నాంపెల్లిలోని దర్గాకెళ్లి పూజలు చేశారు. శ్రీనివాస్, లక్ష్మణ్, ఉసెన్, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

అబ్దుల్‌కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

కడెం, అక్టోబర్ 15 : మాజీ రాష్ట్రపతి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. లింగాపూర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలు అత్యుత్తమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ సలీం, షేక్ అన్వర్, అబ్దుల్ వహీద్, బాబార్, ఆరీఫ్, సమీర్ పాల్గొన్నారు.

కుమ్రం భీం విగ్రహ నిర్వహణ కమిటీ ఏర్పాటు

సమావేశం నిర్వహిస్తున్న ఆదివాసీలు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 15 : కెస్లాపూర్ నాగోబా దర్బార్‌హాల్‌లో కెస్లాపూర్ రాయిసెంటర్ సార్ మేడి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్ అధ్యక్షతన రాయి సెంటర్ సమావేశం నిర్వహించారు. ఆదివారం నాగోబా దర్బార్‌హాల్‌లో కెస్లాపూర్, వడగాం, గిన్నేరా, పెందూర్‌గూడ రాయిసెంటర్ల సమక్షంలో ఇంద్రవెల్లి మండల కుమ్రం భీం విగ్రహ నిర్వహణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, ప్రధాన కార్యదర్శిగా మెస్రం దేవ్‌రావ్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆదివాసీ పేద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడాం భీంరావ్, మెస్రం చిన్నుపటేల్, తురం జుగాదిరావ్, కోట్నాక్ దేవ్‌షావ్, మడావి ఇంద్రుపటేల్, మెస్రం శేఖర్‌బాబు, కొటులే నాందేవ్, చాహకటి మానిక్‌రావ్, తోడసం సాగర్, మెస్రం మారుతి, తురం జంగు, కుంమ్ర డోంగర్‌రావ్, కినక రాజేశ్వర్, కోట్నాక్ బారిక్‌రావ్, పుర్కా బాపు రావ్, జుగ్నాక్ భారత్, కోట్నాక్ పాండు, సోయం రాందాస్, మెస్రం నాగ్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారాలను తిప్పికొట్టండి

కుభీర్, అక్టోబర్ 15 : సర్కారుపై కొందరు పనిగట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలో జాంగాం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు జిడ్డువార్ హన్మాండు కుమారుడు జిడ్డువార్ నితిన్ ఇటీవల ఆర్మీ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. దీంతో ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు.

నితిన్‌ను సన్మానిస్తున్న నాయకులు

కొలువుదీరిన దుర్గామాత

ఖానాపూర్‌రూరల్ : ఊరేగింపుగా వస్తున్న మహిళలు

దస్తురాబాద్ : కొత్తగూడెంలో పూజలు చేస్తున్న భక్తులు

దస్తురాబాద్, అక్టోబర్ 15 : పలు గ్రామాల్లో దుర్గామాత కొలువుదీరింది. మున్యాల, మండల కేంద్రంలోని కొత్తగూడెం కాలనీ, రేవోజిపేట గ్రామంలో ఆదివారం దుర్గామాతలను ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో 21 మంది భక్తులు దూర్గమాత దీక్షలను స్వీకరించారు. అంతకు ముందు గోదావరిలో భక్తులు స్నానాలు చేసి పూజలు చేశారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 15 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం గ్రామస్తులు దుర్గామాతను ప్రతిష్ఠించారు. ఆయా గ్రామాలో కాలనీ మహిళలు, యువకులు, పెద్దలు, భక్తి శ్రద్ధలతో దుర్గామాత విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆయా మండపాల్లో ప్రతిష్ఠించారు.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, అక్టోబర్15 : మండలకేంద్రంలోని రాధాకృష్ణ మందిరం, బజార్‌గల్లీ, ప్రధాన్‌గూడ, ఎస్టీగోండ్‌గూడతోపాటు ధనోరా(బీ), ముత్నూర్, హిరాపూర్, గౌరాపూర్ గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. దుర్గాదేవి విగ్రహానికి పీఏసీఎస్ చైర్మన్ (ఇంద్రవెల్లి గ్రామపటేల్) మారుతిపటేల్‌డోంగ్రే దంపతులు పూజలు చేశారు. అనంతరం మండలకేంద్రంలోని ఆయా వార్డులకు చెందిన మహిళలు తరలివచ్చి దేవికి హారతిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాదేవి విగ్రహాలకు భక్తులు పూజలు చేసి దర్శించుకున్నారు. మహారాజ్ రాందాస్, గ్రామస్తులు జవహర్‌లాల్, చింతావార్ సంతోష్, చింతావార్ దీపక్, సోమాసే కిషోర్‌కుమార్, లక్డే కైలాస్, ప్రకాశ్, కిశోర్ పత్తివార్, జోన్నవార్ మహేశ్, ముండే సాయినాథ్, బాలాజీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : దుర్గాదేవి విగ్రహాన్ని తీసుకొస్తున్న భక్తులు

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ట్రాక్టర్ డ్రైవర్ల సంఘం కార్యవర్గం

దస్తురాబాద్, అక్టోబర్ 15 : రేవోజిపేట గ్రామంలో ఆదివారం నూతన ట్రాక్టర్ డ్రైవర్ల సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చందా నరేశ్, ఉపాధ్యక్షుడిగా గడ్డం చిరంజీవి, కోశాధికారిగా మాడావి మాణిక్ రావు, ముఖ్య సలహాదారులుగా కుమ్రం కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కడెం ప్రాజెక్టు గేటు మూసివేత

కడెం, అక్టోబర్ 15 : అప్పట్లో కడెం ప్రాజెక్టు 15వ వరద గేటును ఎత్తుతున్న సమయంలో రోప్ తెగి, కౌంటర్‌వెయిటర్ నీటిలో పడి పోయింది. అయితే వరదగేటు కిందికి, పైకి కావడం వల్ల నీరు వృథాగా పోతున్న తరుణంలో స్వప్న కంపెనీకి చెందిన ఇంజినీర్ల సిబ్బంది గేటును సరి చేశారు. స్థానిక సిబ్బంది కూలీల సహాయంతో తాత్కలిక మరమ్మతులు చేపట్టారు. నీరు వృథాగా పోకుండా అరికట్టారు. వానకాలం పంట కోసం గేటు ద్వారా నీరు వృథాగా పోతున్న తరుణంలో మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తీర్చారు. దీంతో ఈ వానకాలం పంటకు నీటి ఇబ్బందులు లేకుండా అన్ని డిస్ట్రిబ్యూటరీలకు నీటిని అందిస్తామని ఆయకట్టు అధికారులు రైతులకు భరోసా నిస్తున్నారు. శాశ్వత పరిష్కారాలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.